# ఆదికాండము 33 వ అధ్యాయము

## సుఖాంతమైన అన్న దమ్ముల కలయిక

యాకోబు కన్నులెత్తి చూచినప్పుడు ఏశావును అతనితోనాలుగు వందల మంది మనుష్యులును వచ్చుచుండిరి. 2 అప్పుడతడు తన పిల్లలను లేయా రాహేలుకును ఇద్దరు దాసీలకును పంచి అప్పగించెను. అతడుముందర దాసీలను, వారి పిల్లలను వారి వెనుక లేయాను ఆమె పిల్లలను ఆ వెనుక రాహేలును యోసేపును ఉంచి, 3 తాను వారి ముందర వెళ్లు తన సహోదరుని సమీపించు వరకు ఏడుమార్లు నేలను సాగిలపడెను. 4 అప్పుడు ఏశావు అతనిని ఎదుర్కొన పరుగెత్తి అతనిని కౌగలించుకొని అతని మెడమీద పడి ముద్దుపెట్టుకొనెను; వారిద్దరు కన్నీరు విడిచిరి. 5 ఏశావు కన్నులెత్తిఆ స్త్రీలను పిల్లలను చూచి -వీరు నీకేమి కావలెనని అడిగినందుకు అతడు వీరు దేవుడు నీ సేవకునికి దయచేసిన పిల్లలే అని చెప్పెను. 6అప్పుడు ఆ దాసీలును వారి పిల్లలును దగ్గరకువచ్చి సాగిలపడిరి. 7లేయాయు ఆమె పిల్లలునుదగ్గరకువచ్చి సాగిలపడిరి. ఆ తరువాత యోసేపును రాహేలును దగ్గరకువచ్చి సాగిలపడిరి 8 ఏశావు -నాకు ఎదురుగావచ్చిన ఆ గుంపంతయు ఎందుకని అడుగగా అతడు-నా ప్రభువు కటాక్షము నా మీద వచ్చుటకే అని చెప్పెను. 9 అప్పుడు ఏశావు-సహోదరుడా, నాకు కావలసినంత ఉన్నది, నీది నీవే ఉంచుకొమ్మని చెప్పెను. 10 అప్పుడు యాకోబు -అట్లు కాదు;నీ కటాక్షము నామీద నున్నయెడల చిత్తగించి నాచేత ఈ కానుక పుచ్చుకొనుము, దేవుని ముఖము చూచినట్లు నీ ముఖము చూచితిని; నీ కటాక్షము నామీద వచ్చినదిగదా; 11 నేను నీయొద్దకు తెచ్చిన కానుకను చిత్తగించి పుచ్చుకొనుము; దేవుడు నన్ను కనికరించెను;మరియు నాకు కావలసినంత ఉన్నదని చెప్పి అతని బలవంతము చేసెను గనుక అతడు దాని పుచ్చుకొని 12 మనము వెళ్లుదము; నేను నీకు ముందుగా సాగిపోవుదు నని చెప్పగా 13 అతడు -నాయొద్ద నున్న పిల్లలు పసిపిల్లలనియు, గొఱ్ఱెలు మేకలు పశువులు పాలిచ్చునని అనియు నా ప్రభువుకు తెలియును. ఒక్కదినమే వాటిని వడిగా తోలినయెడల ఈ మంద అంతయు చచ్చును. 14 నా ప్రభువు దయచేసి తన దాసునికి ముందుగా వెళ్లవలెను. నేను నా ప్రభువునొద్దకు శేయీరునకు వచ్చువరకు, నా ముందర నున్న మందలు నడువగలిగిన కొలదిని ఈ పిల్లలు నడువగలిగినకొలదిని వాటిని మెల్లగా నడిపించుకొని వచ్చెద నని అతనితో చెప్పెను. 15 అప్పుడు ఏశావు-నీ కిష్టమైన యెడల నాయొద్దనున్న యీ జనులలో కొందరిని నీ యొద్దవిడిచిపెట్టుదునని చెప్పగా-అతడుఅదియేల? నా ప్రభువు కటాక్షము నామీద నుండనిమ్మనెను. 16 ఆ దినమున ఏశావు తను త్రోవను శేయీరునకు తిరిగిపోయెను.

**Chapter 33:*The friendly meeting of Jacob and Esau.*** ; 33:1 And Jacob lifted up his eyes, and looked, and, behold, Esau came, and with him four hundred men. And he divided the children unto Leah, and unto Rachel, and unto the two handmaids. 33:2 And he put the handmaids and their children foremost, and Leah and her children after, and Rachel and Joseph hindermost. 33:3 And he passed over before them, and bowed himself to the ground seven times, until he came near to his brother. 33:4 And Esau ran to meet him, and embraced him, and fell on his neck, and kissed him: and they wept. 33:5 And he lifted up his eyes, and saw the women and the children; and said, Who *are* those with thee? And he said, The children which God hath graciously given thy servant. 33:6 Then the handmaidens came near, they and their children, and they bowed themselves. 33:7 And Leah also with her children came near, and bowed themselves: and after came Joseph near and Rachel, and they bowed themselves. 33:8 And he said, What *meanest* thou by all this drove which I met? And he said, *These are* to find grace in the sight of my lord. 33:9 And Esau said, I have enough, my brother; keep that thou hast unto thyself. 33:10 And Jacob said, Nay, I pray thee, if now I have found grace in thy sight, then receive my present at my hand: for therefore I have seen thy face, as though I had seen the face of God, and thou wast pleased with me. 33:11 Take, I pray thee, my blessing that is brought to thee; because God hath dealt graciously with me, and because I have enough. And he urged him, and he took *it.* 33:12 And he said, Let us take our journey, and let us go, and I will go before thee. 33:13 And he said unto him, My lord knoweth that the children *are* tender, and the flocks and herds with young *are* with me: and if men should overdrive them one day, all the flock will die. 33:14 Let my lord, I pray thee, pass over before his servant: and I will lead on softly, according as the cattle that goeth before me and the children be able to endure, until I come unto my lord unto Seir. 33:15 And Esau said, Let me now leave with thee *some* of the folk that *are* with me. And he said, What needeth it? let me find grace in the sight of my lord. 33:16 So Esau returned that day on his way unto Seir.

## యాకోబు సుక్కోతుకు వచ్చి బలిపీఠము కట్టించుట

17 అప్పుడు యాకోబు సుక్కోతుకు ప్రయాణమై పోయి తనకొక యిల్లు కట్టించుకొని తన పశువులకు పాకలు వేయించెను. అందుచేత ఆ చోటికి సుక్కోతు (పాకలు) అనుపేరు పెట్టబడెను. 18 అట్లు యాకోబు పద్దనరాములోనుండి వచ్చిన తరువాత కనాను దేశములో నున్న షెకెమను ఊరికి సురక్షితముగా వచ్చి ఆ ఊరిముందర తన గుడారములు వేసెను. 19 మరియు అతడు తన

గుడారములు వేసిన పొలముయొక్క భాగమును షెకెము తండ్రియైన హమోరు కుమారులయొద్ద నూరు వరహాలకు కొని 20 అక్కడ ఒక
బలిపీఠము కట్టించి దానికి ఏల్ ఎలోహేయి (ఇశ్రాయేలు దేవుడే దేవుడు) ఇశ్రాయేలు అను పేరు పెట్టెను.

***Jacob comes to Succoth and Shalem, He builds an altar.*** 33:17 And Jacob journeyed to Succoth, and built
him an house, and made booths for his cattle: therefore the name of the place is called Succoth. 33:18 And Jacob came to Shalem,
a city of Shechem, which *is* in the land of Canaan, when he came from Padan-aram; and pitched his tent before the city. 33:19
And he bought a parcel of a field, where he had spread his tent, at the hand of the children of Hamor, Shechem's father, for an
hundred pieces of money. 33:20 And he erected there an altar, and called it El-elohe-Israel.